TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :32 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.26.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## ఆక్స్‌ఫర్డ్ తరహాలో ఓయూ




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉస్మానియా యూనివర్సిటీని ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం విశ్వవిద్యాలయంలో రూ.90 కోట్లతో నిర్మించిన దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన ఆయన అనంతరం డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయం తరహాలో సకల వసతులు సమకూర్చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకోసం యూనివర్సిటీకి చెందిన పలువురు సభ్యులుగా నిపుణుల కమిటీని వేయాలని సూచించారు. అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. "తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ. తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివి. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఇక్కడ చదువుకున్న వారే. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది ఈ యూనివర్సిటీలోనే. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఇది. కొంతమంది రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఈ విశ్వవిద్యాలయం ముందుకు తీసుకెళ్లింది. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి ఈ యూనివర్సిటీకి చెందిన విద్యార్థే. ఎంతో మంది మేధావులను అందించిన ఘన చరిత్ర ఉస్మానియా యూనివర్సిటీ సొంతం" అని సీఎం కొనియాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ విద్యాలయాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందని ఆరోపించారు. దీనికి పూర్వ వైభవం తీసుకువస్తామని ప్రకటించారు. ఆ క్రమంలోనే చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని గుర్తు చేశారు. 108 ఏండ్ల చరిత్రలో దళితుడు వైస్ ఛాన్స్‌లర్ కాలేదనీ,. ప్రస్తుతం తమ ప్రభుత్వం దళితుడిని వీసీగా నియమించిందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రావాలని ఆకాంక్షించారు.

యువత రాజకీయాల్లోకి రావాలి..

దేశానికి యువ నాయకత్వం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. "దేశంలో 60 శాతం జనాభా 35 ఏండ్ల లోపు వారే. ఇది మన దేశ సంపద. 21 ఏండ్ల వయసులో ఐఏఎస్‌లు దేశానికి సేవలందిస్తున్నప్పుడు%ా% శాసనసభలో అడుగు పెట్టేందుకు 35 ఏండ్ల వయోపరిమితి ఎందుకు?" అని సీఎం ప్రశ్నించారు. వయోపరిమితిని 21 ఏండ్లకు ఎందుకు తగ్గించకూడదో ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించారు. యూనివర్సిటీలు చదువులకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని అన్నారు. "సైద్ధాంతికపరమైన భిన్నాభిప్రాయాలపై చర్చలు జరగాలి. సాంకేతిక పరమైన చర్చలు జరగాలి. వర్సిటీలు, విద్యాలయాల్లో సిద్ధాంతపరమైన పోరాటాలు, సామాజిక చైతన్య ఉద్యమాలు లేని కారణంగా చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవించడం లాంటి వ్యసనాల బారిన పడుతున్నారు. ఇది మంచి పరిణామం కాదు" అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాలయాలు విద్యతో పాటు దేశానికి నాయకత్వం వహించే నిపుణులను తయారు చేయాలని ఆకాంక్షించారు

ఓయూలో పోలీసులు కనిపించొద్దు..

ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు కనిపించొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. "నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది. వారి ఉచ్చులో మీరు పడొద్దు. సమస్యలుంటే మాకు చెప్పండి. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టండి. మళ్లీ యూనివర్సిటీకి వచ్చి అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తా." అని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## విద్యతోనే ప్రపంచంతో పోటీ పడగలం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: 'విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది, రాష్ట్రాలు దాటి ప్రపంచంతో పోటీ పడటం విద్య ద్వారానే సాధ్యం' అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు సంస్థ విద్యారంగంపై రూపొందించిన కాఫీ టేబుల్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్నా, సమ సమాజ స్థాపనకు ముందడుగు పడాలన్నా విద్య ఒక్కటే మార్గమని నొక్కి చెప్పారు. మాజీ ప్రధాని నెహ్రూ వేసి పునాదులు, అనేక మంది ప్రధానులు, సీఎంలు తీసుకొచ్చిన విధానాలతో విద్యారంగం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఐఐటీలు, ఆర్ఈసీలు, యుజీసీ ఆధ్వర్యంలో పలు యూనివర్సిటీల ఏర్పాటు మూలంగా తెలుగువాళ్లు ప్రముఖ కంపెనీల సీఈఓల స్థాయికి ఎదిగారని వివరించారు. వ్యక్తులు స్థాపించిన విద్యాసంస్థలు యూనివర్సిటీల స్థాయికి ఎదిగి అడ్వాన్సుడ్ టెక్నాలజీని బోధించే స్థాయికి చేరాయన్నారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ భావించి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన 100 ఐటిఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామనీ, వివిధ పరిశ్రమల అధిపతులు సూచించిన సిలబస్ ను వాటిలో ప్రవేశపెట్టామని తెలిపారు. రూ.200 కోట్ల పెట్టుబడితో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కోటి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి రూ.500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామనీ, ఉస్మానియా యూనివర్సిటీలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామనీ, బీసీల నియామకం చేశామని తెలిపారు. తెలంగాణలో దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన విద్యావైద్యంపై దృష్టి సారించామన్నారు. రాబోయే 50ఏండ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తోందన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు ప్రయివేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణకు ద్రోహం చేయడంలో కాంగ్రెస్, బీజేపీలు దొందూ దొందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో సీఎం రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా సంక్షోభానికి రేవంత్ సర్కార్‌దే పూర్తి బాధ్యత అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో బీజేపీ సీనియర్ నాయకులు అలూరి విజయభారతి, పలువురు నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీల మధ్య అంతర్గత ఒప్పందాలతో తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో గతంలో కేసీఆర్ ప్రారంభించిన భవనాలనే సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ ప్రారంభించారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి మాట్లాడని రీతిలో వికృతమైన మాటలు, బండబూతులను రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. జేబులో కత్తెర పెట్టుకుని కట్టిన భవనాలను ప్రారంభించడానికి సీఎం తిరుగుతున్నారని ప్రజలు నవ్వుకుంటున్నారని చెప్పారు. మోడీ, చంద్రబాబు ఆదేశాలతో గోదావరి నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు, అక్కడ్నుంచి తమిళనాడుకు పంపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారి ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ బట్టారని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరతను పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి సినీ పరిశ్రమ వారితో సమావేశాలు నిర్వహించారని విమర్శించారు. యూరియా కొరతకు ఆపరేషన్ సిందూర్ కారణమంటూ బీజేపీ రేవంత్ రెడ్డిని వెనుకేసుకు వచ్చిందని తప్పుపట్టారు. బడా మోడీ, చోటా మోడీల దొంగాటతో రాహుల్‌కు దెబ్బ తాకటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. అమృత్ స్కాం, హెచ్‌సీయూ భూముల స్కామ్‌లపై ఆధారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. పరిశ్రమలు, పెట్టుబడులు, విభజన హామీల అమలులో బీజేపీ తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఐటీఐఆర్ ప్రాజెక్టును బీజేపీ రద్దు చేసిందనీ, హైదరాబాద్‌లోని డిఫెన్స్ కారిడార్‌ను కాదని బుందేల్‌ఖండ్‌కు తరలించిందనీ, కేన్స్, మైక్రాన్ వంటి సంస్థల రూ.10 వేల కోట్లకుపైగా పెట్టుబడులను కూడా గుజరాత్‌కు తరలించారని ఆయన వివరించారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

### హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతి,సహోదర వాతావరణంలో నిర్వహించబడేలా ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, నిర్మల్ పట్టణ హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు వారికున్న అభ్యర్థనలను,సమస్యలను శోభాయాత్ర రోజు తీసుకోవలసిన ఏర్పాట్ల గురించి ఎస్పీకి విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ పండగ మొదలుకొని,వినాయక విగ్రహాల నిమజ్జనం వరకు చాలా క్రమబద్ధంగా, శాస్త్రోత్తకంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, పోలీసులు మరియు నిర్వాహకులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలియజేశారు. ప్రతీ ఒక్కరు సహకరించి ఉత్సవాలను ఆనందభరితంగా, శాంతి భద్రతలతో నిర్వహించాలి. ప్రజల సహకారంతోనే పోలీసు విభాగం అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడుతుంది అని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి మత పరమైన విభేదాలు లేకుండా సహోదర వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేవ్ పార్టీపై మెరుపు దాడి




మియాపూర్ :అమృత్ తెలంగాణ: నగరంలోని గచ్చిబౌలి పోలీసుస్టేషన్‌లో పరిధిలో రేవ్‌పార్టీ నిర్వహిస్తున్నరనే పక్కా సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేశారు. వీరి నుంచి 20 గ్రాముల కొకైన్, 8 గ్రాములు ఎండీఎంఏ, ఇతర మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన తేజ, విక్రమ్, నీలిమ.. కామన్ ఫ్రెండ్స్. వారందరికీ కొకైన్ తాగే అలవాటు ఉంది. వీరు బెంగళూరుకు ఒకసారి వెళ్లినప్పుడు, తేజ బెంగళూరులోని సోనునగర్‌లోని రాహుల్‌ను కలిశాడు. అతను కొకైన్ సరఫరా చేసేవాడు. అప్పటి నుంచి తేజ.. రాహుల్ నుంచి కొకైన్ తీసుకోవడం ప్రారంభించాడు. విక్రమ్, నీలిమ కలిసి రాజమండ్రిలో తాగేవారు. వీరు జాబ్ కోసం హైదరాబాద్‌కు వచ్చారు. వీరంతా కొండాపూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో ఒక సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటున్నారు. అక్కడ క్రమం తప్పకుండా కలుసుకుని కొకైన్ తాగేవారు. తేజ ప్రతి లావాదేవీని రాహుల్ ఇచ్చిన వేర్వేరు బ్యాంకు ఖాతాలకు డబ్బును పంపేవాడు.

## రేషన్ డీలర్ల కమీషన్ విడుదల చేయాలనీ వినతి పత్రం



వినతి పత్రం సమర్పిస్తున్న రేషన్ డీలర్లు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 25 తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లు తమ కమిషన్ ను ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు విడుదల చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల రేషన్ డీలర్లు సోమవారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. డీలర్లు 2025 ఏప్రిల్, మే నెలల్లో బియ్యం పంపిణీ చేశారని, ఆ తర్వాత జూన్, జూలై, ఆగస్టు నెలల్లో కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా బియ్యం పంపిణీ చేశారని తెలిపారు. అయితే, గత ఆరు నెలలుగా ప్రభుత్వం రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్ ను విడుదల చేయడం లేదని, కమిషన్ సకాలంలో రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి,

ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి....

## తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు....



డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న మండల జర్నలిస్టులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్, జి ఆగస్టు 25 : అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేకపోవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. గతంలో మంత్రి శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు కొరకు ఇచ్చిన దరఖాస్తులను తిరిగి పరిశీలించాలని కోరారు. మండల కేంద్రంలోని డాగ్ బంగ్లాకు సంబంధించి ఖాళీగా ఉన్న స్థలాన్ని తమ యూనియన్ సభ్యులకు కేటాయించాలని వారు తహసీల్దార్‌ను కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్లు సంతోష్ గౌడ్, పొన్నం చందు, ప్రవీణ్, బాబర్ ఖాన్, జాబీర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల ఎంపికలో తీవ్ర జాప్యం మాజీ ఎంపీపీ సేల్వ జగదీష్ యాదవ్ ఇందిరమ్మ ఇండ్ల



సోమవారం కలెక్టర్ ఆఫీస్ లో ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీపీ సిల్వ జగదీష్ యాదవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తీవ్ర జాప్యం జరుగుతోందని BRS పార్టీరూరల్ మండల్ నాయకులు మాజీ ఎంపీపీ జగదీష్ యాదవ్. డీసీసీబీ డైరెక్టర్ పరమేశ్వర్. మార్కెట్ వైస్ చైర్మన్ అప్కాం గంగయ్య. N. సుధాకర్ ఆరోపించారు. సోమవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవికి వినతి పత్రం అందజేశారు. పేదలకు అందాల్సిన ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించకుండా అసలైన నిరుపేదలకు అందకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై అర్హులకు ఇల్లు అందడం లేదని అదనపు కలెక్టర్ కు తెలిపారు

# 11 కెవి విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలి

## విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ అభినవ్ అభిలాష,ఆదేశాలు....
## సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచన....
## ఆనందం వ్యక్తం చేసిన అబాది కాలనీవాసులు.....



ప్రమాద భరితంగా ఇండ్లపై నుండి వేలాడుతున్న 11 కెవి విద్యుత్ తీగలు




అస్తవ్యస్తంగా లెవెల్ కెవి విద్యుత్ తీగలు




నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 11 కేవీ విద్యుత్ బాధితులతో డాక్టర్ సాప పండరి

నిర్మల్ జిల్లా కుబీర్ ఆగస్టు 25 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలోని న్యూ అబాది కాలనీ నందు గత 20 సంవత్సరాలుగా 11 కె.వి విద్యుత్ తీగలతో సుమారు 40 ఇళ్లకు పైగా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, ఇండ్లపై విద్యుత్ తీగలు ఉండడం వలన ఎప్పుడు ఏ ప్రమాదం ఏర్పడుతుందోనని భయాందోళనలలో పేదలు నివసించే ఆబాది కాలనీలో , గత 8 సంవత్సరాల కిందట 8 ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయని, తినడానికి గింజలు,కట్టుకోవడానికి గుడ్డలు లేకుండా పూర్తిగా బూడిద పాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు సంవత్సరాల కిందట పది సంవత్సరాల బాలుడు స్లాబ్ పైన ఆడుకుంటూ ఉ ండగా చేతి వేళ్ళు తగిలి ప్రమాదానికి గురైయ్యాడని, ఈనెల 5 వ తేదీన న్యూ అబాది కాలనీలోని మోటారు పంపును రిపేర్ చేయడానికి వెళ్లిన గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికుడు అంబదాస్, ఐరన్ పైపును పైకెత్తడంతో 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి, ప్రమాదానికి గురయ్యాడని, విద్యుత్ శాఖ అధికారుల సూచన మేరకు



PRAJAVANI APPLICATION RECEIPT

Registration No. 92 Date: [illegible]

received the petition from Sri/Smt: Sopa pothanna & others

Village: Mandal: Kubeer District: Nirmal

during Prajavani conducted by the District Collector, Nirmal for the purpose of Request to Remove 11 KV Electrical petition forwarded to the Tah, SI EE REB

Receiver



తక్షణమే ఈ క్రింది సిబ్బంది సహకారంతో విద్యుత్ తీగలను తొలగించవలసిందిగా కలెక్టర్, ఆదేశాలు జారీ చేయడం జరిగింది


రెండు సంవత్సరాల క్రితం 4,40,000 పైచిలుకు డిడి రూపంలో 11 కెవి విద్యుత్ తీగలను తొలగించడానికి విద్యుత్ శాఖకు డబ్బులు సైతం చెల్లించుకున్నామని,కానీ ఇప్పటివరకు తొలగించకపోవడంతో 11 కెవి విద్యుత్ బాధితులు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష,కు వినతి పత్రం అందజేయగా, సానుకూలంగా స్పందించిన కలెక్టర్, తక్షణమే సంబంధిత అధికారులకు, పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని, 11 కెవి విద్యుత్ తీగలను తొలగించాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జె డబ్ల్యూ ఎస్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సఫా పండరీ, భైంసా మండల ప్రతినిధులు లీగల్ కన్వీనర్ మాలేవార్ గోవింద్, లీగల్ అడ్వైజర్ గంధమొల్ల ప్రకాష్, 11 కె.వి విద్యుత్ బాధితులు బిట్లింగ్ హన్మండ్లు, సాప పోతన్న,మద్వా పాషా,షేక్ యూసుఫ్, అక్రమ్ ఖాన్, పార్ది బి శంకర్, న్యాకపు పోతన్న, మేర రమేష్, పలువురు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం.

## డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి
## ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్.....



విద్యార్థులతో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మోటివేషనల్ స్పీకర్ వాడే కార్ లక్ష్మణ్,






డ్రగ్స్ గంజాయి మత్తు పానియాలపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నిర్మల్ జిల్లా బైంసా ఆగస్టు 25 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని మాటేగాం, కోతల్గాం ప్రభుత్వ పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ వాడేకార్ లక్ష్మణ్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి వంటివి చిన్న వయస్సులో ఉపయోగించరాదు అని హెచ్చరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి స్నేహితులను ఎంచుకోవడం, తల్లిదండ్రుల మాట వినడం, గురువుల సూచనలు పాటించడం ద్వారా జీవితాన్ని విజయవంతంగా మలచుకోవచ్చని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల నుండి సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు గంగాధర్, పుండాలిక్ తదితర ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీ రీయింబర్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## : తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్

నిర్మల్ జిల్లా భైంసాలో ఆగస్టు 25 అమృత్ తెలంగాణ భైంసా విద్య భారతి కాలేజిలో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ మాట్లాడారు. తక్షణమే విద్యార్థులకు సరైన స్కాలర్షిప్ ఫీజు రీయి%శీ%బర్మెంట్ 8 వేల కోట్లు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫస్ట్ విడత లేదా సెకండ్ విడత మూడో విడత డిసెంబర్ లో విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ప్రభుత్వాన్ని కోరారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయి%శీ%బర్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానేస్తున్నారు ఎందరో చదువుకునే గ్రామీణ విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానివేస్తున్నారు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్కాలర్షిప్ ఫీజు రీయి%శీ%బర్మెంట్ గురించి అవస్థలు పడుతున్నా ప్రైవేట్ మరియు గవర్నమెంట్ విద్యార్థులకు దయచేసి ప్రభుత్వం న్యాయం చేసే విద్యార్థులకు విధంగా ఆదుకుంటారని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ డిమాండ్ చేశారు గత మూడు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ మరియు ఫీజు



తెలంగాణ విద్యార్థి సంఘం నాయకులు

రీయి0బర్మెంట్ కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మరియు జూనియర్ కళాశాలలు యజమానులు త్రివాంగ ఇబ్బందులు పడుతున్నారు దయచేసి విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నాను జిల్లాలోని ఉన్నంటి వంటి అన్ని కళాశాలలు విద్యార్థులు న్యాయం చేయాలని తెలియపరుస్తున్నాను ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్,భైంసా మండల అధ్యక్షులు దోత్రి గోవింద్ కళాశాలలు విద్యార్థులు పాల్గొన్నారు

# యూరియా కోసం ధర్నా !



ధర్నా చేస్తున్న రైతులు, బిఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్ అమృత్ తెలంగాణా,ఆగస్టు 25 మల్లాపూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకుల ఆద్వర్యంలో ఆయా గ్రామాల రైతులు యూరియా కొరతకు నిరసనగా ధర్నాకు దిగారు .అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా యూరియా కొరత రాలేదని ,ఇపుడున్న చేతకాని ప్రభుత్వం ప్రజలను గోస పెడుతూ వారి కష్టాలను పట్టించు కోకుండ కేంద్ర ప్రభుత్వ మీద నెడుతుందన్నారు. ఒక యూరియా ఇవ్వడంలోనే కాదు ,వారు ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు ఇవ్వకుండా ఏమో సాధించినట్లు పాదయాత్ర చేస్తూ ప్రజలకు చెందాల్సిన పథకాల సొమ్ముతో పేపర్ ప్రకటనలు ఇచ్చుకుంటూ ప్రజాధనాన్ని వృధా చేస్తుందని ,"అప్పుడే బాగుండే "అని గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనను గుర్తు చేసుకున్నారు. మా ఈ యూరియా సమస్య వెంటనే తీర్చాలని దాంతో పాటు ఎన్నో అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం వాటిని వెంటనే తీర్చాలని లేకపోతే ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# తాసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం ఇచ్చిన బిజెపి నాయకులు




డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న నర్సాపూర్ జి బిజెపి మండల నాయకులు



సారంగాపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి మండల నాయకులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సారంగాపూర్ ఆగస్టు 25 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో గల అన్ని మండలాల్లో సోమవారం తాసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు మండల అధ్యక్షులు , మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలనీ, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 21 నెలలు అవుతున్న, ఆసరా పెంచన్లు 4000, వికలాంగులకు 6000,రైతులకు రుణమాఫీ, రైతు భరోసా,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్, మండల ఇంచార్జ్ మంద మల్లేష్,, జిల్లా కార్యదర్శి రాజేందర్, కౌన్సిల్ మెంబెర్ వినోద్ రెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ భోజన్న,ఉపాధ్యక్షులు సవీన్, చందు, ఛత్రపతి, కార్యదర్శులు సంజయ్, బూత్ అధ్యక్షులు రమేష్, సంతోష్, సుదర్శన్ రెడ్డి, నాయకులు దత్తురాం, అర్జున్ సింగ్,రాజు, శ్రీకాంత్ రెడ్డి, నరేష్, ప్రవీణ్, మాజీ సర్పంచ్ లు సురేష్, సాయన్న, అశోక్, లు పాల్గొన్నారు...

# రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే రామారావు పటేల్,

నిర్మల్ జిల్లా బైంసా ఆగస్టు 25 అమృత్ తెలంగాణ రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి తెలియజేశారు. సోమవారం భైంసా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక్క 103మంది లబ్దిదారులకు 23లక్షల 63 వేల రూపాయలు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు అనారోగ్యం బారిన పడితే ప్రభుత్వం తరఫున సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ధ్యేయమన్నారు. ఇందులో ఎ లాంటి రాజకీయాలకు తావు లేదని ప్రజలు నేరుగా వచ్చి తమ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా వేలాది చెక్కులను 20 నెలల కాలంలో అందించడం జరిగిందన్నారు. సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జిమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమమే తన ధ్యే%శ్రీ% యమని విద్య, వైద్యం, సాగు నీరు అందించడవే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు.

ఎన్నికల అప్పుడే రాజకీయాలని సంక్షేమ ఫలాలు అర్హులైన పేదవారికి అందించడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, లక్ష్మారెడ్డి, పోతన్న, నాయకులు సురేష్ జాధవ్, గణేష్ పటేల్, మాజీ సర్పంచ్ సచిన్, రాము, దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# టీ-హబ్ / టీ-వర్క్స్ ని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ డిగ్రీ విద్యార్థులు







కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 25 కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ఆధ్వర్యంలో టీ-హబ్ %a% టీ-వర్క్స్ ని కోరుట్ల నియోజకవర్గ డిగ్రీ విద్యార్థులు సందర్శించారు, ఈ సందర్భంగా టీ-హబ్ టీ-వర్క్స్ ని సందర్శించడానికి వచ్చిన విద్యార్థులతో ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడారు కాలం వేగంగా పరుగెడుతోంది, పరిస్థితులు కూడా చాల మారాయి కాబట్టి నేటి తరం విద్యార్థులు కొత్త ఆలోచలతో మారితేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని,ఈ తరం విద్యార్థులు మారితేనే భవిష్యత్ కి భరోసా అని అన్నారు కోరుట్ల నియోజకవర్గ విద్యార్థులు చాల తెలివిగల వారని, ఏమైన అనుకుంటే అనుకున్నది సాధిస్తారని 100% కాన్ఫిడెంట్ గా ఉండండి, మీకు ఏ ఆలోచన వచ్చిన, ఏ రంగంలో అయిన రాణించాలని అనుకుంటే మీకు అండగా నేనుంటానని భరోసానిచ్చారు టీ-హబ్ ప్రపంచంలోనే అతి పెద్ద ఇన్నోవేషన్ అని, ఇది తెలంగాణలో ఉండటం మన గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. మీకు ఏ అవసరం వచ్చిన మీకు అండగా టీ-హబ్ నిర్వాహకులు ఉంటారని,విద్యార్థులందరూ తల్లిదండ్రుల సంతోషం కోసం వారు కన్న కలలు నిజం చేయాలనీ కోరారు విద్య, ఉద్యోగ రంగంలో ఏ అవసరం వచ్చిన మీకు అండగా ఉండే బాధ్యత నాదని తెలిపారు అనంతరం విద్యార్థులు టీ-హబ్ సందర్శించి కొత్త ఆలోచనలతో, ఒక కొత్త ప్రపంచం చూశామని సంతోషం వ్యక్తం చేసారు ఎమ్మెల్యే కోరినట్టు కష్టపడి జీవితంలో విజయం సాధిస్తామని విద్యార్థులుధీమా వ్యక్తం చేసారు

# బీజేపీ బూతు స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం.



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నంఅమృత్ తెలంగాణ ఆగస్టు 25 నిజాంబాద్ లో జరిగే బూతు స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్రహీంపట్నం నుండి బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు బాయ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం నుండి మండల నాయకులు బూత్ అధ్యక్షులు,బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది

# అదిలాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు అదిలాబాద్ పట్టణం లోని అర్బన్ లో జలమయమైన లోలెవల్ బ్రిడ్జి లు హై లెవెల్ బ్రిడ్జీలుగా రూపొందించడానికి ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్ , వ్యవసాయ శాఖ అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో సమీక్ష నిర్వహించి ఆయా శాఖలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా లోలెవల్ బ్రిడ్జి లు దుర్గానగర్, కోజా కాలని, శుభాస్ నగర్ , తదితర ప్రాంతాల బ్రిడ్జి లను హై లెవెల్ బ్రిడ్జీలుగా రూపొందించడానికి శాశ్వత పరిష్కార మార్గం పై చర్చించారు. ఆయా శాఖలు క్షేత్ర స్థాయిలో నిర్వహించిన సర్వే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఇరిగేషన్ శాఖ R&B శాఖ కు పలు సూచనలు సలహాలు చేశారు. బఫర్ జోన్ పరిధిలోగా (9 మీటర్ల లోపు) ఉన్న నివాసాలకు నోటీసులు జారీ చేయాలని, నాలాల పై వాల్ లు, బాత్రూం నిర్మాణాలు చేసిన వారిని గుర్తించి, వారికి నోటీసులు ఇవ్వడం, R&B, MCH, ఇరిగేషన్, MRO అధికారులతో ప్రత్యేక బృందం గా ఏర్పడి చర్యలు చేపట్టాలని, నాలాల మీద అక్రమ నిర్మాణాలు, ఇరుకుగా మార్చిన ప్రదేశాలను పరిశీలించి నివేదిక అందించాలని, పై అంశాలపై సమీక్షించేందుకు సెప్టెంబర్ 10 వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో RDO స్రవంతి, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కథలాపూర్ లోపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం



దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

కథలాపూర్ అమృత్ తెలంగాణ ఆగస్టు 25 మండల కేంద్రంలో సోమవారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. మతిభ్రమించి పిచ్చిపట్టినట్లు ఇష్టానుసారం మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాల్యాల మారుతి, వెంకటేశ్వరరావు, కాసోజి ప్రతాప్, గాంధారి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, సునీల్, ప్రసాద్ వంటి బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# ఉద్యోగుల ఒత్తిడి నియంత్రణకు క్రీడలు అవసరం : జిల్లా కలెక్టర్



రిబ్బన కట్ చేస్తున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ టేబుల్ టెన్నిస్ ఆడుతున్న దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ కలెక్టరేట్లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్తో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అలాగే సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అయిలాపూర్ లో మహిళలు గాజులు,గోరింటాకు తో సంబరాలు




గాజులు,గోరింటాకు పెట్టుకున్న మహిళలు

కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ ఆగస్టు 25 కోరుట్ల సమీపంలోని అయిలాపూర్ గ్రామంలో మహిళలు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలందరూ ఒకచోట చేరి గాజులు తొడుక్కొని, ఒకరికొకరు గోరింటాకు పెట్టుకున్నారు. స్నేహం, ఆప్యాయత, మమకారాలను గాజుల గలగలల మధ్య పంచుకుంటూ, నవ్వులు, ఆటపాటలతో ఈ వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు. ఇదివరకు కేవలం పురుషులు మాత్రమే జరుపుకునే స్నేహితుల దినోత్సవాన్ని, ఈసారి మహిళలు తమకంటూ ఒక పండుగలా జరుపుకోవడం విశేషం,

# గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

ముధోల్ : అమృత్ తెలంగాణ: గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ముధోల్ సిఐ మల్లేష్ కోరారు. ముధోల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం రోజున నిర్వహించిన మండల శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు. అనంతరం మట్టి గణపతులను పూజించే విధంగా అవగాహన కలిగించేలా అదనపు కలెక్టర్లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని చెప్పారు. దీని ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారిమి అవుతామని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతి..

ముధోల్ : అమృత్ తెలంగాణ: అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు)ముధోల్ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీలత కు సోమవారం వినతిపత్రం అందజేశారు .ప్రజలసమస్యలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాలను సమాజానికిచేరవేయడంలో పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పల్లెల నుండి పట్టణాల వరకు 24 గంటలూ శ్రమిస్తూ ప్రజాసేవలో అహర్నిశలు కృషి చేస్తున్నప్పటికీ, ఇళ్ల స్థలాల విషయములో ప్రభుత్వ సహకారం అందించడం లేదన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరారు . ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు షఫీ ఉల్లాఖాన్, పీసర శ్రీనివాస్ గౌడ్, పోతాజీ ,లోలం భూమన్న, రాహుల్ ,సునీల్ ,రాజేశ్వర్ ,నాగేష్,గంగారెడ్డి, ఖాలిక్, చంద్రమణి,శరత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి పై ఉక్కు పాదం

**గంజాయి రహిత జిల్లాగా ఆదిలాబాద్ ను తీర్చిదిద్దడం జిల్లా పోలీసులు ప్రధాన లక్ష్యం.**
**వ్యవసాయ భూమిలో 95 గంజాయి మొక్కలు స్వాధీనం.**
**నార్నూర్ మండలం సుంగాపూర్ గ్రామంలో గంజాయి మొక్కలు.**
**గంజాయి పండించిన నిందితునని పై నార్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్.**
**లభించిన 12.4 కిలోల గంజాయి మొక్కల విలువ 9.5 లక్షలు.**
**ఒక మొక్క పదివేల చొప్పున బహిరంగ మార్కెట్లో విలువ.**
**గంజాయి పండించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.**
**ప్రభుత్వ పథకాలు, లబ్ధి లభించకుండా సిఫార్సు.**
**సిసిఎస్ బృందం సమాచారంతో గంజాయి లభ్యం.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ నిందితుని వివరాలు. కొడప దేవురావు (61) మోతిరం, సుంగాపూర్ గ్రామం, నార్నూర్ మండలం. నార్నూర్ పోలీస్ స్టేషన్ నందు జిల్లా పోలీసు అధికారికి వచ్చిన సమాచారం మేరకు సిసిఎస్ బృందం మరియు నార్నర్ పోలీసులు సంయుక్తంగా నార్నూర్ మండలంలోని సుంగాపూర్ గ్రామ శివారులో గాంజాయ్ పండిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పంటచేళ్లలో తనిఖీ చేయగా, నార్నూర్ మండలం సుంగాపూర్ గ్రామ నివాసి కొడప దేవురావు S/O మారుతి అనే వ్యక్తి వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా పండిస్తున్న 95 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని అతనిపై నార్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఎన్ డిపిఎస్ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా గంజాయి మొక్కలను పండిస్తున్న వ్యక్తి పై నార్నర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు విధులను నిర్వర్తిస్తుందని, గంజాయిని జిల్లాలో రూపుమాపడానికి అనుక్షణం జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంటారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి జిల్లాలో లభ్యమవ్వకుండా పటిష్టమైన చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. లభ్యమైన 95 గాంజాయ్ మొక్కల విలువ బహిరంగ మార్కెట్లో ఒక మొక్క పదివేల చొప్పున మొత్తం 9.5 లక్షల విలువ చేస్తుందని తెలిపారు. వాటి బరువు 12.4 కిలోలు గా ఉంటుంది. సంఘటన స్థలంలో వ్యవసాయ అధికారి చే ధ్రువీకరించి పంచనామ నిర్వహించి కేసు దర్యాప్తును చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నట్లు గంజాయి పై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో గంజాయి లేకుండా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్నర్ సీఐ పి ప్రభాకర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, నార్నూర్ ఎస్సై కే అఖిల్, సిసిఎస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!


కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య



సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆయన మాటను ఇప్పటికీ ఫాలో అవుతున్నా గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్ స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com